RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 69 | బుధవారం 10-07-2024 | పేజీలు :04 వెల:రూ.2.00

## కూటమిలో నామినేటెడ్ పంపకాలు..

### పదవులు కోరుతున్న జనసేన.. బిజెపి

అమరావతి,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల పంపకాలపై టిడిపి కూటమిలో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వివరాలను సోమవారం ఉదయం లోపు అందించాలని సాధారణ పరిపాలనశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. వీటితోపాటు సొసైటీ, ప్రత్యేక బాడీల్లో ఉన్న పోస్టుల వివరాలు కూడా అందించాలని తెలిపింది. దీంతో కూటమిలోని పార్టీలు ఏ పార్టీకి ఎన్ని పోస్టులు ఇవ్వాలి, ఏ పోస్టులు ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై కసరత్తుజరుగుతోంది. వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం.వీటిల్లో 25 ఛైర్మన్ పోస్టులు జనసేన కోరినట్లు తెలిసింది. అయితే జనసేనకు, బిజెపికి ఎన్ని కేటాయిస్తారనేది తెలియాల్సి ఉంది. 2014-19 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇవ్వలేదు. జనసేన కూడా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడం తో ఈ ప్రస్తావన కూడా రాలేదు.

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# ప్రజలకు మోదీ సర్కార్ గుడ్ న్యూస్..




న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ నెలలో పూర్తిస్థాయి బడ్జెట్ (బడ్జెట్ 2024)ను ప్రవేశపెట్టనుంది. ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది.దీనికోసం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. సామాన్యులకు పూర్తి స్థాయిలో పథకాలు అందేలా.. దీంతోపాటు ఇప్పటికే ఉన్న పథకాలకు సంబంధించి బడ్జెట్ పెంచేలా కసరత్తులు చేస్తోంది.. ఈసారి దేశంలోని సంకీర్ణ ప్రభుత్వం ప్రజాకర్షక బడ్జెట్ ను ప్రవేశపెడుతుందని ప్రజలు భావిస్తున్నారు. 2024-25 రాబోయే బడ్జెట్ లో సామాన్యులకు ఊరట కలిగించేలా కేంద్రం కీలక అంశాలతో పూర్తి స్థాయిలో బడ్జెట్ ను రూపొందించనున్నట్లు వెలువడుతున్నాయి.ముఖ్యంగా సామాన్యుల ఆదాయ పన్ను పరిమితితో పాటు.. సంక్షేమ, ఆరోగ్య సంరక్షణకు విషయంలో పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించనున్నట్లు పేర్కొంటున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఖఓఏంజ), ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌లకు సంబంధించి ప్రభుత్వం కీలక ప్రకటనలు చేయవచ్చని భావిస్తున్నారు. 2024 బడ్జెట్‌లో ఆయుష్మాన్ భారత్-పీఎంజేఏవై పథకం కింద అందుబాటులో ఉన్న ఆరోగ్య బీమా కవరేజీని రెట్టింపు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది.నివేదిక ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన లబ్ధిదారుల సంఖ్య, బీమా మొత్తం రెండింటినీ పెంచడాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులకు ఇచ్చే కవరేజీ


### ఒక్కో కుటుంబానికి నేరుగా రూ. 10 లక్షలు..!

పరిమితిని ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. రాబోయే మూడేళ్లలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని ఆలోచిస్తోంది.కవరేజ్ ప్రతిపాదనను ఖరారు చేసేందుకు సన్నాహాలు: రాబోయే మూడేళ్లలో ంః-ఖఓఏంజ కింద లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తే, దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మందికి పైగా ఆరోగ్య భద్రతను పొందగలుగుతారు. కుటుంబాలు అప్పుల ఊబిలోకి నెట్టే విషయాల్లో వైద్యం కోసం భారీగా ఖర్చు చేయడం కూడా ఒక ప్రధాన కారణమని ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తోందని నివేదికలోని వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆయుష్మాన్ యోజన కవరేజీ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే ప్రతిపాదనను కూడా ఖరారు చేసేందుకు ప్రభుత్వం సమాలోచనలు జరుపుతోందని తెలుస్తోంది..ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రతిపాదనలు లేదా వాటిలోని అంశాలను ఈ బడ్జెట్‌లో ప్రకటించాలని భావిస్తున్నారు. నివేదిక ప్రకారం, ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లయితే, జాతీయ ఆరోగ్య అథారిటీ రూపొందించిన అంచనాల ప్రకారం, ప్రభుత్వ ఖజానాపై ప్రతి సంవత్సరం రూ.12,076 కోట్ల అదనపు భారం పడుతుంది. కొత్తగా 70 ఏళ్లు పైబడిన వారితో సహా, దాదాపు 4-5 కోట్ల మంది లబ్ధిదారులు ఈ పథకం కింద లబ్ధిపొందుతారని పేర్కొంటున్నారు.ఆయుష్మాన్ భారత్-ఖఓఏంజ కోసం 2018 సంవత్సరంలో రూ. 5 లక్షల పరిమితిని నిర్ణయించింది.. ఇప్పుడు, ద్రవ్యోల్బణం, మార్పిడితో సహా ఇతర ఖరీదైన చికిత్సల విషయంలో కుటుంబాలకు ఉపశమనం కలిగించడానికి, ఈ పథకం కింద అందుబాటులో ఉన్న కవరేజీ పరిమితిని రెట్టింపు చేయాలని ఆలోచిస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27న పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ కూడా ఆయుష్మాన్ పథకం కింద వర్తిస్తుందని, వారికి ఉచిత చికిత్స సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు.

# వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్

### అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు
### రూ.1లక్షా 29 వేల కోట్ల విద్యుత్ బకాయిలు
### విద్యుత్ రంగంపై సిఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల

అమరావతి,జూలై 9 : భావితరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. ప్రజలు గెలిచి మమ్మల్ని గొప్ప స్థానంలో నిలబెట్టారు. అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. శ్వేతపత్రాల ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు చెబుతున్నాం. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయి. బాధ్యత లేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్‌తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడింది. నేను తెచ్చిన




సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి. మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014-19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018-19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596 కోట్లు అప్పులు చేశారు' అని చంద్రబాబు వివరించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో వేర్వేరు అంశాలపై కూటమి ప్రభుత్వం.. శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నది. తాజాగా విద్యుత్ అంశంపై శ్వేతపత్రం విడుదల చేసింది. విద్యుత్ సంస్థలకు రూ.1 లక్షా 29 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. అహంకారం ఉన్న వ్యక్తి అధికారంలో ఉంటే ఏమవుతుందనేది ఈ లెక్కలను చూస్తే అర్థమవుతోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రజలు ఆలోచించాలని అన్నారు. 2004లో తన పవర్ పోయింది కానీ పవర్ సెక్టార్‌లో తీసుకువచ్చిన సంస్కరణలు శాశ్వతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంస్కరణల కారణంగా విద్యుత్ రంగం రాష్ట్రంలో, దేశంలో నిలబడిందని అన్నారు. ూష్ట్రంలో అన్ని శాఖల్లో తవ్వితే ఎంత లోతు ఉందో అర్థం కావడం లేదని ఈ సందర్భంగా చంద్రబాబు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో ఉండాలని, శ్వేతపత్రం అంటే తమకు సంబంధం లేదని అనుకోవద్దని, వాస్తవ పరిస్థితి ప్రజలకు చెప్పడం తన బాధ్యత అని సీఎం అన్నారు. అందరి ఆలోచనలు తీసుకుని ముందుకు వెళ్తామని వ్యాఖ్యానించారు.

## వైఎస్ఆర్‌సిపి నేతల భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలి

### టిడిపి నేత ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్

అమరావతి జూలై 9 గత ప్రభుత్వంలో భూముల రీసర్వే, చట్టంలో లొసుగులతో భూములను వైసిపి నేతలు కాజేశారని టిడిపి నేత ప్రత్తిపాటి పుల్లారావు విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి నేతల భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బినామీలను అడ్డం పెట్టుకొని విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములను కొట్టేశారని ఆరోపణలు చేశారు. సిఎం నుంచి సిఎస్‌తో పాటు వైసిపి నేతలు కుమ్మక్కై వేల ఎకరాలు దోచుకున్నారని ప్రతిపాటి ధ్వజమెత్తారు. మాజీ



ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన సొంత కంపెనీలకు వేల ఎకరాలు కట్టబెట్టారని, విశాఖపట్నం, ఉత్తరాంధ్రలో 40 వేల ఎకరాల భూములను కొట్టేశారని దుయ్యబట్టారు. జగన్, విజయసాయి రెడ్డి, పెద్దిరెడ్డితో సహా వైఎస్ఆర్‌సిపి అగ్ర నేతల నుసన్నలో భూకబ్జాలు జరిగాయని ప్రత్తిపాటి ఆరోపణలు చేశారు. అసైన్డ్ భూములపై శాశ్వత హక్కుల పేరుతో పేదల పొలాలను లాక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూఅక్రమాలపై విచారణ జరిపించి, బాధితులకు భూములను అప్పగించడంతో పాటు భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 16న ఏపీ కేబినెట్ .. 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు ?

అమరావతి : ఈనెల 16న ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సెక్రటేరియట్‌లోని ఫస్ట్ బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. ఇప్పటికే కేబినెట్ భేటీకి సంబంధించి మంత్రులకు సమాచారం కూడా వెళ్లింది. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ఎన్నికల హామీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కేబినెట్ సమావేశంలో చర్చించే అంశాలను ఈ నెల 11న సాయంత్రం 4 గంటల లోపు శాఖలవారీగా అందజేయాలని అధికారులను ఆదేశించింది. ఈనెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు కానున్నాయి. వీటిని ఐదు రోజుల పాటు నిర్వహించే అవకాశముంది. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం, తరువాత రోజుల్లో గవర్నర్ ప్రసంగంపై చర్చ, ధన్యవాద తీర్మానం ప్రవేశ పెట్టనున్నారు.



## పవన్ కల్యాణ్ ఓఎస్డీగా కె.వెంకటకృష్ణ నియామకం

అమరావతి జూలై 9 ,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్డీగా కె.వెంకటకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కె.వెంకటకృష్ణ ప్రస్తుతం జీఏడీలో అడిషనల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు.ఇప్పటికే యువ అధికారి మధుసూదన్‌ను పవన్ కల్యాణ్‌కు ఓఎస్డీగా నియమించారు. కడప జిల్లా ఆర్డీవో పనిచేస్తున్న మధుసూదన్‌ను ఓఎస్డీగా నియమిస్తూ నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.అంతకుముందు పవన్ కల్యాణ్ ఓఎస్డీగా యువ ఐఏఎస్ కృష్ణ చైతన్యను నియమించాలని రాష్ట్ర



ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా ఓఎస్డీలుగా గ్రూప్ 1 స్థాయి అధికారులు, ఆర్డీవోలను నియమిస్తుంటారు. కానీ తన తీరుతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న యువ ఐఏఎస్ అధికారి కృష్ణ చైతన్యను ఓఎస్డీగా నియమించాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనికి ఏపీ సీఎం చంద్రబాబు కూడా అనుమతించారు. కానీ కృష్ణ చైతన్య ప్రస్తుతం కేరళ రాష్ట్ర కేడర్‌లో పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణ చైతన్యను డిప్యూటేషన్‌పై ఏపీకి పంపించాలని కేరళ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. త్వరలోనే కృష్ణచైతన్య కూడా డిప్యూటేషన్‌పై వచ్చే అవకాశం ఉంది.కృష్ణ చైతన్య 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఆయన స్వస్థలం. 2017లో కేరళలోని అలప్పి జిల్లాకు సబ్ కలెక్టర్‌గా ఆయనకు తొలి పోస్టింగ్ దక్కింది. అతి తక్కువ సర్వీసులోనే ఆయన దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. 2018లో కేరళను వరదలు అతలాకుతలం చేసినప్పుడు వరద బాధితులను రక్షించేందుకు కీలకంగా వ్యవహరించారు. 48 గంటల్లో రెండున్నర లక్షల మంది ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక మత్స్యకారులు, బోటు యజమానులతో కలిసి భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. దీంతో ఆయన జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత కేరళ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీగా, టూరిజం శాఖ డైరెక్టర్‌గా, ఎస్సీ అభివృద్ధి శాఖ డైరెక్టర్‌గా అలప్పుజ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం కృష్ణ చైతన్య త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా ఉన్నారు.

## రూ. 5.4 లక్షల కోట్లతో ఏపీ రుణ ప్రణాళిక విడుదల..

### వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 2024-25 సంవత్సరానికి ఎస్ఎల్‌బీసీ రుణ ప్రణాళికను విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 5.4 లక్షల కోట్ల రుణ ప్రణాళిక ను ఏపీ సీఎం చంద్రబాబు విడుదల చేశారు. మంగళవారం విజయవాడలో సీఎం అధ్యక్షతన బ్యాంకర్ల ఎస్ఎల్‌బీసీ సమావేశం జరిగింది. ఇందులో రూ.3.75 లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ. 1.65 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళికను ఖరారు చేశారు.వ్యవసాయ రంగానికి రూ. 2.64 లక్షల కోట్లు రుణాల లక్ష్యంగా నిర్దేశించారు. వ్యవసాయ రంగానికి గతం కంటే 14 శాతం అధిక రుణాలు ఇవ్వనున్నట్లు చంద్రబాబు తెలిపారు. డెయిరీ, పౌల్ట్రీ , ఫిషరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఏపీలో గత ఐదేండ్లలో జగన్ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని ఛిన్నాభిన్నం చేశారని ఆరోపించారు.డ్వాక్రా సంఘాల బలోపేతంలో బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. డీబీటీ పథకాల అమలు, అభివృద్ధికి బ్యాంకర్ల సహాయం అవసరమని



పేర్కొన్నారు. సబ్సిడీ రుణాలు, వివిధ పథకాల లబ్ధిదారులకు బ్యాంకర్లు సహకరించాలని, వ్యవసాయం రంగం, పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు ప్రభుత్వ ప్రాధాన్యతలు వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , బ్యాంకర్లు పాల్గొన్నారు.

## విజయవాడలో కిడ్నీ రాకెట్..

### కీలక ఆదేశాలిచ్చిన ఏపీ హోంమంత్రి

అమరావతి జూలై 9,విజయవాడలో బయటపడ్డ కిడ్నీ రాకెట్ వ్యవహారంపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు కలెక్టర్, ఎస్పీ, విజయవాడ సీపీకి ఫోన్ చేసి.. ఈ వ్యవహారంపై ఆరా తీశారు. డబ్బు ఆశచూపి కిడ్నీ కాజేసిన ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజయవాడ సీపీని హోం మంత్రి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా పెట్టాలని సూచించారు.గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబు చిన్నపాటి వ్యాపారాలు చేసి కుటుంబాన్ని పోషించేవాడు. కరోనా తర్వాత ఆర్థికంగా చితికిపోవడంతో అప్పులు ఎక్కువయ్యాయి. కుటుంబాన్ని పోషించేందుకు ఆటో డ్రైవర్‌గా మారాడు.. కానీ గతంలో చేసిన అప్పులు మాత్రం తీర్చలేని దుస్థితిలో ఉండిపోయాడు. ఇలాంటి సమయంలోనే బాషా అనే వ్యక్తి సోషల్‌మీడియాలో మధుబాబుకు పరిచయమయ్యాడు. కిడ్నీ అమ్మి డబ్బులు సంపాదించుకోవచ్చని సలహా ఇచ్చాడు. తాను కూడా గతంలో అలాగే ఓ కిడ్నీ అమ్మేసుకున్నానని నమ్మబలికాడు. దీంతో మధుబాబు కూడా కిడ్నీ అమ్మేందుకు సిద్ధమయ్యాడు. ఇదే విషయం బాషాకు చెప్పడంతో అతను వెంకట్ అనే మరో వ్యక్తిని పరిచయం చేశాడు.వెంకట్ ద్వారా కిడ్నీ అమ్ముకుంటే రూ.30 లక్షలు ఇస్తాడని బాషా నమ్మబలికాడు. దీంతో వెంకట్ అడిగిన వివరాలన్నీ మధుబాబు చెప్పాడు. కొద్ది నెలల పాటు నెలవారీ ఖర్చులు కూడా వెంకట్ ఇచ్చాడు. ఈ క్రమంలో గత నెల 15వ తేదీన విజయవాడలోని విజయ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తీసుకెళ్లి మధుబాబుకు ఆపరేషన్ చేయించి కిడ్నీ తీసుకున్నాడు. దాన్ని వేరే వ్యక్తికి సెట్ చేశారు. ఆపరేషన్ తర్వాత మధు బాబుకు ఒప్పందం ప్రకారం రూ.30 లక్షలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 1.10 లక్షలు




మాత్రమే ఇచ్చారు. అదేంటి మిగిలిన డబ్బులు ఇవ్వాలని మధుబాబు అడగ్గా.. వెంకట్ తన నిజస్వరూపం బయటపెట్టాడు. పేషెంట్ స్నేహితుడిలా కిడ్నీ దానం చేసినట్లు సంతకం చేశావు.. నీకు డబ్బులు ఎందుకివ్వాలని మధుబాబును ఎదురు ప్రశ్నించాడు. నీకు మిగిలిన డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ బెదిరించాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. డాక్టర్ శరత్‌బాబు, మధ్యవర్తులపై గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేశాడు. ఈ ఘటన కాస్త సంచలనంగా మారడంతో హోం మంత్రి స్పందించారు.

# సంపాదకీయం

బుధవారం 10-07-2024

## దెబ్బ తీస్తున్న ప్లాస్టిక్...

పర్యావరణాన్ని కోలుకోని రీతిలో దెబ్బతీస్తున్న ప్రమాదకరమైన అంశాల్లో ప్లాస్టిక్ వినియోగం ఒకటి. గతంలో పట్టణాలకే పరిమితమైన ప్లాస్టిక్ వినియోగం నేడు పల్లెలకూ పాకింది. టీ షాపులు, పండ్ల దుకాణాలు, కిరాణా అంగళ్లలో ప్లాస్టిక్ సంచుల వాడకం బాగా పెరిగింది. ఇలా విచ్చలవిడిగా పెరుగుతున్న ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని నివారించి, వాటికి తగిన ప్రత్యామ్నాయాలు వెతుక్కోవాలనే సంకల్పంతో ఏటా ఏటా జులై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే పేరిట జరుపుకుంటున్నాము. 2022లో ప్రపంచంలోనే తొలిసారి బంగ్లాదేశ్ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించింది. ఆ తర్వాత మనదేశంతో బాటు అనేక దేశాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాయి. మన తెలంగాణ ప్రభుత్వమూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను 2022లోనే నిషేధించింది. 75 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగిస్తే కఠినచర్యలు తీసుకునేలా జీవో ఇచ్చి.. రెండేళ్లవుతున్నా.. అది అమలులోకి రాలేదు. నేటికీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని దుకాణాల్లోనూ యధేచ్ఛగా ప్లాస్టిక్ సంచుల వినియోగం సాగుతూనే ఉంది. ప్లాస్టిక్‌లో బీపీఏ (బిస్ఫెనాల్) అనే రసాయనం హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుంది. ఇది పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును కోలుకోలేని రీతిలో దెబ్బతీయటంతో బాటు కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకూ కారణమవుతుంది. ప్లాస్టిక్‌లో థాలేట్స్, ఇతర అనేక రసాయనాలు మనుషుల ప్రాణాలను హరిస్తున్నా.. ప్రజల్లో ఈ విషయంపై చైతన్యం అంతంతమాత్రంగానే ఉంది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటానికి ఉద్యమాలేమీ అవసరం లేదు. మనవంతుగా దానిని వాడకపోతే సరి. జీరోవేస్ట్ ఒకరోజులోనే సాధ్యంకాదు గనుక ఇంపర్ఫెక్ట్ జీరో వేస్ట్ (కొంతైనా ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలి) అనే పద్ధతిని ప్రయత్నించొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికోసం వారు అనే ఫార్ములాను సూచిస్తున్నారు. ఇందులో తొలి అంశం..తిరస్కరించటం . బజారులో 4 రకాల కూరగాయలు కొంటే.. 4 ప్లాస్టిక్ సంచులు ఇంటికి చేరుతున్నాయి. ఇవిగాక.. కూల్‌డ్రింక్ సీసాలు, స్ట్రాలు, టిఫిన్ పార్సిల్‌లో ప్లాస్టిక్ స్పూన్, చివరికి గుడిలో ప్రసాదానికీ ప్లాస్టిక్ ప్లేట్లు. అందుకే గుడ్డ సంచీలు వాడటం, ఇంటిలో అటకెక్కించిన స్టీలు, గాజు, రాగి, మట్టి పాత్రలు, గ్లాసులు తీసి వాడుకోవాలని, భోజనానికి ఆకుల విస్తర్లు వాడుకోవాలని నిపుణు?లు సూచిస్తున్నారు. దీనినే 'సస్టెయినబుల్ లివింగ్' (పర్యావరణ హితమైన జీవన విధానం) అంటున్నాం. షాపుల వాళ్లు.. క్యారీబ్యాగ్స్, డిస్పోజబుల్ గ్లాసులు ఇచ్చినా.. వద్దని తిరస్కరించాలి. బయటికి వెళ్లేటప్పుడు గుడ్డసంచీ పట్టుకుపోతే.. 10 క్యారీ బ్యాగ్స్ వాడకం ఆగిపోయినట్లే. ఇక.. రెండవ అంశ.. తగ్గించటం . ఈ విధానంలో వనరుల దుర్వినియోగాన్ని తగ్గించటం ప్రధాన అంశం. అంటే.. ప్రతి పనికీ వాహనం వాడకపోవటం, ఆఫీసులో అత్యంత అవసరం ఉంటేనే ప్రింటవుట్ తీయటం, వీలుంటే ఆ ప్రింటవుట్ రెండోవైపు వాడుకోవటం, ఇంటిలో ఎల్‌ఈడీ దీపాలు వాడుకోవటం, వాష్‌రూమ్‌లో షవర్ల బదులు కుళాయిలు వాడటం, ప్లాస్టిక్ బదులు గాజు సీసాలు వాడుకోవటం, అనవసరంగా విద్యుత్ దీపాలు, ఏసీలు వాడకపోవటం వంటివి. ప్రతి వనరును మితంగా వాడుకోవటం వల్ల పర్యావరణం మీద ఒత్తిడి తగ్గుతుందనేది ఇందులో లాజిక్. మూడవ అంశం పునర్వినియోగం. ఆలోచించాలే గానీ పాత బట్టలు, బొమ్మలు, ఫర్నిచర్ వంటివాటిని రీయూజ్‌కు వాడుకోవచ్చు. ఇక.. బొత్తిగా పనికి రాదనుకున్నప్పుడు మాత్రమే వాటిని వదిలించుకోవాలి. నాల్గవ అంశం.. మరోలా మార్చటం . ఇంట్లో అవసరం లేని వాటిని మరో రూపానికి మార్చి వాడుకోవటం. ఈ విషయంలో మనదేశంలో ఇంకా తగినన్ని సదుపాయాలు లేవనే చెప్పాలి. చివరి అంశం.. నిర్మూలించటం (ఖీనీబి). పాతరోజుల్లో ఖాళీ స్థలాలలో పెద్ద గొయ్యి తీసి అందులో అట్టముక్కలు, ఎండుటాకులు, టీపొడి, కోడిగుడ్డు పెంకులు, రంపపు పొట్టు, పండ్లు, కూరగాయలు వంటివన్నీ వేసేవారు. ఏడాదికి అదంతా సేంద్రియ ఎరువుగా మారేవి. కనుక ఇలాంటి ప్రయత్నాలూ అవసరమే.ప్రభుత్వం కేవలం ప్లాస్టిక్ నివారణకు ఆదేశాలు జారీ చేసి ఊరుకోవటమే గాక దాని ప్రత్యామ్యాయాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా.. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగ్స్ వాడొచ్చిన చెబుతున్నా.. వాటికి ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సహకాలు లభించటం లేదు. అయితే ప్రభుత్వం చొరవతీసుకుని ప్రభుత్వ కార్యాలయాలు, రైతుబజార్లు, దేవాలయాలు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర వాణిజ్య సముదాయాల్లో వీటిని వాడాలనే నియమం తెస్తే వీటి వినియోగం పెరగటమే గాక తయారీ దారులకు డిమాండ్ కూడా పెరుగుతుంది. మరోవైపు.. ప్రజలు కూడా వ్యర్థాల నియంత్రణలో రీథింక్ అనే సూత్రాన్ని పాటించాల్సి ఉంది. ఏదైనా వస్తువు కొనేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం సంపద పోగేయటమే కాదు.. వారికి మంచి ఆరోగ్యాన్ని అందించాల్సిన బాధ్యతా మనమీద ఉందని గుర్తిస్తే.. నేటి నుంచే మనం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోగలము.

## ఉచిత ఇసుక రియల్ వ్యాపారులకేనా

విజయవాడ, జూలై 9,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని గాడిన పెట్టే చర్యల్లో భాగంగా ప్రారంభించిన ఉచిత ఇసుక ప్రయోజనాలు ఎవరికి దక్కుతాయనే అనుమానాలు కలుగుతున్నాయి. జూలై 8 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న 40లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతిస్తోంది. నామ మాత్రపు ధరలతో రాష్ట్ర వ్యాప్తంగా స్టాక్ పాయింట్ల నుంచి సీనరేజి ఛార్జీలు చెల్లించి పొందొచ్చు. ఒక్కొక్కరు రోజుకు 20టన్నుల ఇసుకను తీసుకోడానికి ప్రభుత్వం అనుమతిస్తోంది.ప్రస్తుతం ఏపీలో టన్ను ఇసుక ధర రిటైల్ మార్కెట్‌లో పదివేల ధర పలుకుతోంది. ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఒక్కొక్కరు సొంత అవసరాల కోసం రోజుకు 20టన్నుల ఇసుక తీసుకెళ్లడానికి అనుమతించారు. ఇసుకను ఎవరికి వారే తరలించుకెళ్లాలని, నిర్ణీత ఛార్జీలను మాత్రమే ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని వరుస క్రమంలో ఇసుకను కేటాయిస్తామని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ప్రభుత్వ తాజా నిర్ణయం రియల్టర్లు, బడా బిల్డర్లకు మాత్రమే ప్రయోజనం కల్పిస్తుంది. సొంతంగా వాహనాలను సమకూర్చుకోగలిగిన వారికే ఇసుక దక్కుతుంది. సామాన్యులు, సొంతింటి నిర్మాణాలు చేసే వారికి వాహనాల లభ్యత కరువై పోతుంది.ఒక్కొక్కరికి 20టన్నులు రోజుకు కేటాయిస్తే ఆ ఇసుక కొద్ది రోజుల్లోనే పక్కదారి పట్టే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. 20టన్నుల ఇసుకను ఒక్కొక్కరికి 20ట్రాక్టర్లకు సమానమైన ఇసుక రోజుకు అందించడమే అవుతుంది. అంటే ఉచిత ఇసుక అందుబాటులోకి రాకముందు రూ.10వేల రుపాయల ఖరీదు చేసే 20ట్రాక్టర్లకు సమానమైన ఇసుక పొందడానికి వీలు కలుగుతుంది.నగరాల్లో పగటి సమయంలో టిప్పర్లను ప్రస్తుత నిబంధనలు అనుమతించవు. కార్పొరేషన్లలో రాత్రి పదిన్నర నుంచి ఉదయం ఐదు లోపు మాత్రమే ?భారీ వాహనాలను అనుమతిస్తారు. పట్టణాల్లో ఉండే ఇరుకు రోడ్లలో భారీ టిప్పర్లు తిరిగే అవకాశం కూడా ఉండదు. ఫలితంగా ట్రాక్టర్ల మీదే ఆధారపడాల్సి ఉంటుంది.ఉచిత ఇసుకను ఎవరైనా పొందేందుకు వీలుగా అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అందుకు అవసరమైన కార్యాచరణపై ఎలాంటి స్పష్టత లేదు. వాహనాలను ఎవరికి వారే సమకూర్చుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. ఫలితంగా దళారీ వ్యవస్థలపై ఆధారపడాల్సిన పరిస్థితుల్ని ప్రభుత్వమే కల్పిస్తోంది. రవాణా ఛార్జీలను నిర్ణయించకుండా, స్టాక్ పాయింట్ల నుంచి సామాన్య ప్రజలు ఇసుకను బుక్ చేసుకోవడానికి, నిర్మాణ ప్రాంతానికి తరలించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయకుండా ఇసుక సిండికేట్లకు పరోక్షంగా సహకరించేలా నిబంధనలు రూపొందించారు.ఇసుక రవాణా వాహనాలను ఎవరికి వారే సమకూర్చుకోవాలనే నిబంధనతో పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. ఇసుకను ఉచితమే అయినా, దానిపై అదనపు భారాలు,చెల్లింపుల వల్ల పాత ధరలకే విక్రయిస్తారని బిల్డింగ్ మెటిరియల్ విక్రయదారులు చెబుతున్నారు. ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరిస్తుందో, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిపోయిందో కానీ నిర్మాణ రంగానికి ఊతమివ్వాలనే ఆశయం పక్కదారి పెట్టే ప్రమాదం మాత్రం ఖచ్చితంగా ఉంది. 2014-19 మధ్య ఉచిత ఇసుకను అమలు చేసిన సమయంలో కూడా ఇలాంటి సమస్యలే ఉత్పన్నం అయ్యాయి. ఇసుక రీచ్‌లను ప్రాంతాల వారీగా అధికార పార్టీ



నాయకులు గుప్పెట్లో పెట్టుకుని పెత్తనం చెలాయించారు.

ఇలా చేస్తే మేలు?

ప్రస్తుతం ఇసుక విక్రయాల్లో ఉన్న లోపాలను సవరించాలి. ఉచిత ఇసుక ఇవ్వడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు నేరుగా ప్రజలకే అందేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఆన్‌లైన్‌లో విక్రయించే ఇసుకను నేరుగా ఎవరైనా ఆంక్షలు లేకుండా బుక్ చేసుకునే సదుపాయం కల్పించాలి.

రవాణా ఛార్జీలను ప్రభుత్వమే నిర్ణయించాలి. స్టాక్ పాయింట్ లేదా రీచ్ నుంచి ఎంత దూరానికి ఎంత చెల్లించాలనే ధరను పట్టణాలు, మునిసిపాలిటీలు, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల వారీగా ధరలను నిర్ణయించాలి.

ఇసుక బుక్ చేసుకున్న తర్వాత గరిష్టంగా 24 గంటల్లోగా డెలివరీ జరిగేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

ఇసుక తరలింపులో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నియంత్రించాలి.

ఇసుకను అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు, జరిమానాలు విధించడంతో పాటు వాటిని సక్రమంగా పాటించాలి.

పట్టణాలు, కార్పొరేషన్లకు సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

ఆన్‌లైన్‌లో ఇసుకను పొందే వ్యవస్థ మీద పక్కాగా నిఘా ఉంచాలి. ఎవరైనా స్వేచ్ఛగా ఇసుకను పొందే అవకాశం కల్పిస్తూనే దానిని దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారనే నిబంధనను బుకింగ్ సమయంలోనే స్పష్టం చేయాలి.

స్టాక్ పాయింట్లలో గుత్తాధిపత్యం లేకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో నడిపే ప్రీపెయిడ్ ఆటో వ్యవస్థల తరహాలో టోకెన్ డెలివరీ మెకానిజం ఏర్పాటు చేయాలి.

దూరాన్ని బట్టి ఇసుక రవాణా ఛార్జీలను నిర్ణయించే అధికారం ప్రభుత్వమే తీసుకోవాలి.

ఇసుక రవాణా ద్వారా దళారులు లబ్ది పొందకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మార్గంగా ఉపయోగిస్తే ఎక్కువ మందికి లబ్ది కలుగుతుంది.

## ఢిల్లీ కేంద్రంగా జగన్ ప్లాన్...



విజయవాడ, జూలై 9, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయంపై సస్పెన్స్ నెలకొంది. ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన ఆయన మళ్లీ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇప్పటి వరకూ వైసీపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని కూడా నిర్వహించలేదు. వైసీపీ ఎల్పీ నేతగా ఆయన అధికారికంగా ఎన్నిక కాలేదు. ప్రతిపక్ష నేత హోదాను స్పీకర్ ఇస్తే ఆయన అసెంబ్లీకి వద్దామనుకుంటన్నారని లేకపోతే లేదని గతంలో విడుదల చేసిన లేఖ ద్వారా రాజకీయవర్గాలు ఓ అంచనాకు వచ్చాయి.ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్లాన్ బీ అమలు చేస్తున్నారని వైసీపీ వర్గాలు అంటున్నారు. ప్రతిపక్ష నేత హోదా లేకుండా అసెంబ్లీలో పెద్దగా సంఖ్యాబలం లేకుండా అవమానాలకు గరవడం తప్ప ప్రయోజనం ఏమీ ఉండదని ప్రస్తుత పరిస్థితుల్లో డిల్లీలో రాజకీయం చేయాలని ఆయన అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. అందుకే ఎంపీగా వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. రాజ్యసభ సభ్యుల ఎవరైనా జగన్ కోసం రాజీనామా చేసినా ప్రయోజనం ఉండదు. ఉపఎన్నిక వస్తే టీడీపీనే ఆ స్థానం గెల్చుకుంటుంది. అందుకే జగన్ ఎంపీగా వెళ్లాలంటే ఖచ్చితంగా లోక్ సభకే ఎన్నిక కావాలి. ఇప్పుడు ఉపఎన్నికలు రావాలంటే వైసీపీకి ఉన్న నాలుగు సీట్లలో ఒకరు రాజీనామా చేయాలి. రెండు రిజర్వుడు సీట్ల నుంచి గెలిచిన ఎంపీ సీట్లు ఉన్నాయి కాబట్టి.. కడప, రాజంపేట సీట్లలో ఎవరైనా రాజీనామా చేస్తే జగన్ పోటీ చేసే అవకాశం ఉంది. కడప నుంచి అవినాష్ రెడ్డితోనే రాజీనామా చేయించి..తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి రెండింటికీ ఒకే సారి ఉపఎన్నికలు వచ్చేలా చేయాలని జగన్ అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చిన తర్వాత అలా ఉపఎన్నికలు వచ్చాయి. అప్పుడు రికార్డు మెజారిటీలతో గెలిచారు. ఇప్పుడు మరోసారి గెలవ వచ్చని జగన్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా మూడు నెలల తర్వాత అయినా ఇదే వ్యూహాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. పులివెందులలో ఎమ్మెల్యేగా అవినాష్ రెడ్డిని కాకుండా తల్లి విజయలక్ష్మిని నిలబెట్టాలని.. అంతే కాక పార్టీ గౌరవాధ్యక్షురాలిగా కూడా నియమించాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. దీనిపై ప్రాథమిక స్థాయిలో చర్చలు పూర్తి చేశారని.. ప్లాన్ బీ అమలుకు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని వైసీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ప్రస్తుతం అలాంటి చర్చలేమీ జరగడం లేదని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపక్ష నేత హోదా లేకపోయినా జనం కోసం జగన్ ఎదురునిలబడతారని ఇప్పటికే ప్రకటించారని అంటున్నారు. ఏదైనా ప్రజలకు మేలు చేసేలా సమయానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

## జగనన్న కాలనీల్లోనూ... అవకతవకలే

కడప, జూలై 9, పులివెందులలో పేదల కోసం వేలాది ఇళ్లతో పెద్ద కాలనీ నిర్మిస్తున్నామని కలర్ ఇచ్చారు వైసీపీ నేతలు .. అయితే ఆ కాలనీలో స్థలాల కేటాయింపు దగ్గర నుంచి ఇళ్ల మంజూరు, గుత్తేదారుల ఎంపిక, బిల్లుల చెల్లింపు వరకు అన్నీ అక్రమాలే వెలుగుచూస్తున్నాయి. అక్కడ ఇల్లు కేటాయించిన లబ్దిదారుల్లో అంతా వైసీపీ వారే.. తన సొంత ఇలాకాలో పార్టీ వారికి అక్రమంగా అంత మేలు చేయాలని చూసిన జగన్.. మూడేళ్లలో ఒక్క ఇంటి నిర్మాణాన్ని కూడా పూర్తి చేయించలేకపోయారు. కాంట్రాక్టర్లకు మాత్రం వందల కోట్లు దోచిపెట్టారు. దానిపై ఎన్డీయే ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయంట.పులివెందులలో జగనన్న మెగా లే అవుట్లో వైసీపీ ప్రభుత్వ హయాంలో 8,400 ఇళ్లను మంజూరు చేసి అనర్హులను లబ్దిదారులుగా ఎంపిక చేశారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడికి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నకిలీ లబ్దిదారులపై చర్యలు తీసు కోవాలని కోరారు.రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదుపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. లబ్దిదారుల జాబితాలో పేర్లున్నా వందలాది మందికి సంబంధించి ఆదారాలు వివరాలు లేకపోవడం పలు అనుమానాలకు తావి స్తోంది. ఇళ్ల నిర్మాణం పునాదులకే పరిమితం కాగా, సిమెంటు రహదారులతోపాటు భూగర్భ మురుగునీటి వ్యవస్థ, విద్యుత్తు సౌకర్యం కల్పించారు. ఈ పనులన్నీ తమ పార్టీ కాంట్రాక్టర్లకు దోచి పెట్టడానికే ముందస్తుగా చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగనన్న కాలనీ పేరుతో కడప జిల్లాలోనే అతిపెద్ద కుంభకోణం జరిగిందంటున్నారు.పులివెందుల పురపాలక పరిధిలోని ఏపీఐఐసీ. భూముల్లో 6,739 ఇళ్లు మంజూరు చేయగా, చాలా వరకు పునాదులు కూడా వేయలేదు. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. రాక్రీట్ సంస్థ అత్యధిక ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. సింహభాగం ఇళ్లు గోడల వరకే పరిమితం కాగా.. మూడోవంతు పునాదుల వరకే నిర్మాణాలు జరిగాయి. మూడేళ్ల కాలంలో ఒక్క ఇంటిని సైతం పూర్తి చేయకపోగా.. బిల్లులు మాత్రం వందల కోట్లలో చెల్లించారు. నిర్మాణాల పరిమాణం కంటే అధి కంగా గుత్తేదారులకు బిల్లులు చెల్లించినట్లు తెలుస్తోంది. టెండరు ప్రక్రియ, ఎలాంటి ఒప్పందం లేకుండా పనులు మొదలుపెట్టారు.చరిత్రలో విధంగా గుత్తేదారు ఖాతాకు నేరుగా బిల్లులు చెల్లించే విధంగా ఉన్నత స్థాయిలో ఓ ప్రైవేటు బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేసుకున్నారు. గతంలో పునాదులు వరకు నిర్మాణానికి 53 వేలు వరకు బిల్లులు చెల్లిస్తుండగా గుత్తేదారులకు లబ్ది కలిగేలా 70 వేలకు పెంచారు. దీంతో చాలా మంది పునాదుల వరకు నిర్మాణాలు చేపట్టి బిల్లులు తీసుకుని వెళ్లిపోయారు. కాంట్రాక్టర్లు దాదాపు 85 కోట్ల వరకు బిల్లులు చెల్లించగా. మౌలిక సదుపాయాల కింద చేప ట్టిన నిర్మాణాలకు మరో 100 కోట్లు వరకు వెచ్చించారు. దాదాపు 200 కోట్లు మేర వెచ్చించినా నిర్మా ణాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి చెందిన రాక్రీట్ సంస్థ 4,937 ఇళ్ల నిర్మాణాన్ని తల పెట్టగా, ఇప్పటికి ఒక్క ఇల్లు కూడా పులివెందుల జగనన్న మెగా లేఅవుట్‌లో నిర్మాణం పూర్తి చేయలేదు. బిల్లులు మాత్రం నిర్మాణం కంటే అధిక మొత్తంలో పొందారు. మరి ఈ అవినీతి సామ్రాట్లపై సర్కారు ఎలా కొరడా ఝులిపిస్తుందో చూడాలి.

## నామినేటుడ్ పోస్టుల కోసం స్ట్రాటజీ

నెల్లూరు, జూలై 9, ఏపీలో నామినేటెడ్ పోస్టులపై ముఖ్యనేతలు ఫోకస్ పెట్టారు. తమకు మంత్రి పదవులు రాకపోయినా తమ ఫ్యామిలీ మెంబర్స్ లేదా అనుచరులకు కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను ఇప్పించుకోవాలని తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల నుంచి టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీలైనంత త్వరగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో కార్యకర్తల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇప్పటికే చాలామంది కార్యకర్తల నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. జిల్లాల్లోని ముఖ్యనేతలు తమ వారసులకు పదవులను ఇప్పించుకోవాలని ఆరాటపడుతున్నారు. మరికొందరు నమ్మినబంటులుగా ఉన్న అనుచరుల కోసం మంతనాలు మొదలుపెట్టారు.సీఎం చంద్రబాబు ఆలోచన ఈసారి మరోలా ఉందని నేతలు చెబుతున్నారు. గతంలో ఉన్న నేతలు ఇప్పుడున్నారని, కొత్త లీడర్‌షిప్‌ను బిల్డ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలో యువకులపై ఫోకస్ పెట్టారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం నుంచి ఇబ్బందిపడిన నేతలపై ఆరా తీస్తున్నారు. పార్టీ కోసం పోరాటం చేసినవారిని, దిగువస్థాయి కార్యకర్తలతో అనుసంధానమైన వారి కోసం సమాచారాన్ని రప్పించు కున్నారట. ఈ నేపథ్యంలో చాలామంది నేతలు మంత్రి నారా లోకేష్‌తో మంతనాలు సాగిస్తున్నట్లు ఇన్‌సైడ్ సమాచారం.చాలామంది నేతలు ఫీల్డ్‌లోకి వెళ్లకుండా కేవలం పేపర్‌లో ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఈసారి ఫీల్డ్‌లో ఉన్న యువనేతలకు అవకాశం ఇవ్వాలన్నది అధినేత ఆలోచనగా చెబుతున్నారు. పేపర్‌కి పరిమితమైన నేతలకు జిల్లాలో పదవులను అప్పగించాలని భావిస్తున్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. చంద్రబాబు తన కేబినెట్‌లోకి కొత్తగా మంత్రులు తీసుకున్న ట్టుగానే ఈసారి నామినేటెడ్ పోస్టులకు యువకులు, ఫీల్డ్ నేతలను తీసుకోవాలనే ఆలోచనగా చెబుతున్నాయి పార్టీ వర్గాలు.గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్కో కులానికి ఒక్కో ఛైర్మన్ పదవి ఇచ్చేశారు. ఆయా నేతలకు పదవులు తప్పితే .. కనీసం ఐదేళ్లలో వారి ఆఫీసు ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈసారి అలాకాకుండా కేవలం 50 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులకు మాత్రమే పరిమితం చేయాలన్నది టీడీపీ ఆలోచనగా తెలుస్తోంది.

## ఏపీలో కాంగ్రెస్ వైఎస్సార్ అస్త్రం

గుంటూరు, జూలై 9 వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. అటు ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా తల్లి విజయమ్మతో కలిసి నివాళి అర్పించారు. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కూడా పాల్గొన్నారు. ఇక తెలంగాణలోనూ వైఎస్ఆర్ 75వ జయంతి సంబరాలు ఘనంగా, అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణలో నిర్వహించడమే కాకుండా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం అందడంతో వారు హాజరయ్యారు. అలాగే కర్ణాటక నుంచి ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఎలాగైనా ఏపీలో కాంగ్రెస్ పార్టీకు పూర్వవైభవం తీసుకువచ్చి సౌత్ ఇండియాలో అటు ఏపీ, తెలంగాణ, కర్ణాటకల్లో పాగా వేయాలని ప్రయత్నాలు చేస్తోంది కాంగ్రెస్ అధిష్టానం.దీనిని ఊతం ఇచ్చేలా కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో సంచలన ట్వీట్ చేశారు. తనకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను వైఎస్ షర్మిల నెరవేర్చగలరని ధీమాను వ్యక్తం చేశారు. అదే క్రమంలో సోనియా గాంధీ కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తలుచుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అలాంటి పటిష్టమైన నాయకత్వ లక్షణాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వైఎస్ షర్మిల అయితేనే ఏపీలో రాణించగలరని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ కీలక భేటీకి వేదికైంది ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలోని మంగళగిరి. ఇప్పటికే దేశంలో ఎన్డీయే సర్కార్ కొలువు దీరినప్పటికీ ఇండియా కూటమి కూడా ధీటైన సీట్లతో గట్టిపోటీ ఇచ్చింది. మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది కాంగ్రెస్. దేశంలో ప్రతిపక్షపాత్రను పోషిస్తోంది.ఇక ఏపీ విషయానికి వస్తే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా ఎవరూ కనీవిని ఎరుగని రీతిలో బంపర్ మెజార్టీ సాధించింది. అటు మొన్నటి వరకూ అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసింది. దీంతో అసెంబ్లీలో ప్రజల తరఫున బలమైన స్వరం వినిపించేందుకు అవకాశం కూడా లేదని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. ఇలాంటి తరుణంలో ఏపీలో కాంగ్రెస్ ప్రత్యమ్నాయం అని చెప్పుకునేందుకు సరైన అవకాశం వచ్చిందని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. అందులో భాగంగానే ఈ కీలక భేటీ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో ఉంటూ, బలమైన క్యాడర్ ను తయారు చేసుకుంటూ 2029 ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది కాంగ్రెస్. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అగ్రనేతలందరూ వైఎస్ షర్మిలకు మద్దతుగా ఉన్నారని తెలపడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చర్చించుకుంటున్నారు రాజకీయ విశ్లేషకులు.ఎలాగైనా వచ్చే ఐదేళ్లలోపూ పార్టీని, క్యాడర్ ను పుంజుకునేలా చేసి ధీటైన నేతలను ఎంపిక చేసుకుని భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేవీపీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు

## టిడ్కో ఇళ్లకు మోక్షం

విజయవాడ, జూలై 9, గతం లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో టిడ్కో ఇళ్ల విషయంలో పేద ప్రజలకు అన్యాయం చేసింది అనే వాదనలు చాలానే వినిపించాయి.ఎందుకంటె వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రవ్యాప్తంగా కొంత వరకు పూర్తి చేసిన ఇళ్ళు ఉన్నాయి.పేద ప్రజలకు ఇళ్ళు దక్కాలనేది వైసీపీ ప్రభుత్వం కలవైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సగంలో ఆగిపోయిన ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉంటె అయిదు ఏళ్ళ కిందటే పేదలకు ఇళ్ళు దక్కేవి.అలా పూర్తి చేస్తే ఈ క్రెడిట్ మొత్తం టిడిపి ఖాతాలోకి వెళ్ళిపోతుంది అని భావించిన వైసీపీ ఆ ఇళ్లను పూర్తి చేయలేదు.ఆగిపోయిన ఈ ఇళ్లను పూర్తి చేస్తామని పేదల దగ్గర రూ.50 వేల రూపాయలు కూడా తీసుకుందని ఆరోపణలు కూడా ఉన్నాయి.అయిదేళ్ల నుంచి పేదలు ఆ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారుప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పూర్తి చేసే పనిలో ఉంది.వానల వలన ఆ ఇళ్ళు చాలా పాడైపోయాయి.అలాగే చాల ఇళ్ల చుట్టూ తుప్పలు వచ్చేసాయి.

# కలిసి రాని కాలంమార్గని భరత్...

రాజమండ్రి, జూలై 9, ఒకప్పుడు ఆయన ఏపీ మాజీ సీఎం జగన్ కు కుడిభుజం. చిన్న వయసులోనే రాజకీయాలలోకి వచ్చి వైఎస్ఆర్ సీపీ తరపున ఎంపీగా గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టారు. రాజకీయ అరంగేట్రమే భారీ మెజారిటీతో గెలిచి రికార్డు సృష్టించడం విశేషం. అయితే ఈ సారి అదే పార్టీనుంచి రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. ఆయనే మార్గాని భరత్ రామ్. పలు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ జనంలో మంచి పేరే సంపాదించుకున్నారు. అంతేకాదు అప్పట్లో వైఎస్ జగన్ పాదయాత్రకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించి జగన్ కు అండగా నిలిచారు.భరత్ పై నమ్మకంతో జగన్ ఆయనను వైఎస్ఆర్ సీపీ పార్లమెంటరీ ప్రతినిధిగా నియమించారు. కరోనా సమయంలోనూ భరత్ ప్రజల మధ్యే ఉంటూ పలు సేవలు అందించి ప్రశంసలు పొందారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్, చంద్రబాబు ఇటీవల హైదరాబాద్ లో భేటీ అయిన విషయం విదితమే. వారి భేటీపై భరత్ విమర్శలు గుప్పించారు. పలు సందేహాలు కూడా వ్యక్తం చేశారు. అసలు విభజన సమస్యలు గాలికి వదిలేసి పనికిరాని అంశాలపై చర్చించారని మండిపడ్డారు. పైగా పరిష్కరించవలసిన తక్షణ సమస్యలపై చర్చించకుండా వదిలేశారని అన్నారు.కేంద్రం నుంచి ఏ ఒక్క ప్రతినిధి లేకుండా కేవలం వీరిరువురే చర్చించడం శోచనీయం అన్నారు. కేంద్రం తరపున ఎవరినైనా మధ్యవర్తిగా పిలిపించుకుంటే బాగుండేదని అన్నారు. అవన్నీ బాగానే ఉంది గానీ హఠాత్తుగా జనసేనాని పవన్ కళ్యాణ్ పై మార్గాని భరత్ తెగ అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ భేటీకి పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేనాని కృషితోనే ఏపీలో కూటమి చెలిమికి బీజం పడిందని..నాడు పవన్ పూనుకోకపోతే టీడీపీకి , బీజేపీకి మెజారిటీ స్థానాలు వచ్చేవా అంటూ పవన్ కళ్యాణ్ ను ఏకంగా ఆకాశంలోకి ఎత్తేస్తున్నారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేశారు. జగన్ కు పవన్ కు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ద్వేషించుకున్నారు. అలాంటిది ఇప్పుడు భరత్ జనసేనానిపై కురిపిస్తున్న ప్రేమ వెనుక రాజకీయ కోణం ఏదైనా ఉందా అని అందరూ అనుకుంటున్నారు. పైగా త్వరలో భరత్ జనసేన కండువా మార్చుకోనున్నారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే భరత్ తండ్రి ఒకప్పుడు ప్రజారాజ్యం పార్టీలో ఉండేవారు. చిరంజీవి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ను ప్రసన్నం చేసుకుని జనసేన పార్టీలో చేరి మళ్లీ జనానికి చేరువవుదామని భావిస్తున్నారు భరత్ అని రాజకీయ విమర్శకులు, నెటిజన్లు ట్రోలింగ్ చేస్తున్నారు.

# బాలుడిని బలిగొన్న నకిలీ వైద్యం

ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో నకిలీ వైద్యుడు వేసిన ఇంజెక్షన్ వికటించి అదే గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు రాజేష్ మృతిచెందాడు. ఈ విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. రాజేష్ కు 10 రోజుల క్రితం జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక వైద్యుడు బడేసాహెబ్ ను ఆశ్రయించారు. ఆ వైద్యుడు బాలుడికి ఇంజెక్షన్ వేసిన అనంతరం మూడు రోజులకు ఇంజెక్షన్ వేసిన చోట గడ్డ ఏర్పడింది. ఆ తరువాత గడ్డ నుంచి చీము, రక్తం కారడం తీవ్రం కావడంతో తల్లిదండ్రులు కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వారం రోజుల పాటు వైద్యం చేయించినప్పటికీ నయం కాలేదు. పరిస్థితి విషమించి బాలుడు శరీరం నుంచి చీము, రక్తం రావడంతో పాటు కండ కూడా ఊడిపోవడం, శరీరంలోని ఇతర భాగాలు కూడా చెడిపోయి ఆదివారం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. బాలుడికి వైద్యం చేసిన ఆ వైద్యుడు గ్రామంలో పశువులకు కూడా వైద్యం చేస్తాడని ఆ గ్రామంలో చెప్పుకుంటున్నారు. ఆ వైద్యుడు పదో తరగతిలోపే చదివినట్లు గ్రామంలో ప్రచారం ఉంది. గత 20 రోజుల క్రితం ఈ వైద్యుడు వేసిన ఇంజెక్షన్ కారణంగా శరీరంపై గడ్డలు వచ్చి చీము కారి కోలుకోలేక 60 ఏళ్లు నిండిన మరో వ్యక్తి మృతి చెందినట్లు కూడా ఆ గ్రామంలో ప్రచారం జోరుగా సాగుతోంది. బాలుడు మృతి చెందిన విషయమై తల్లిదండ్రులు ఎవరికీ ఫిర్యాదు చేయలేదు. వైద్యారోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే నకిలీ వైద్యులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన

హైదరాబాద్,డీఎస్సీని వాయిదా వేయాలని ఉస్మానియా వేదికగా డీఎస్సీ అభ్యర్థులు అర్ధరాత్రి ఆందోళన నిర్వహించారు. నిన్న ప్రభుత్వం తమ సమస్యలను నెరవేర్చాలంటూ ఆందోళన చేసిన డీఎస్సీ అభ్యర్థులను అరెస్టు చేసి సిటీ కాలేజీ గ్రౌండ్ లో ఉంచారు.రాత్రి సిటీ కాలేజ్ నుండి ఉస్మానియా క్యాంపస్ వరకు అర్ధరాత్రి డీఎస్సీ అభ్యర్థులు ర్యాలీగా ఉస్మానియా యూనివర్శిటీకి చేరుకొని ఆందోళన చేపట్టారు. రాత్రి అవుతున్నా మహిళలు అని చూడకుండా.. లైట్లు లేకపోయినా అక్కడే ఉంచారు. కనీసం తాగడానికి నీళ్ళు లేక లైట్లు ఆపేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి ఆందోళన పట్టించుకోని విద్యాశాఖ ప్రకటించిన విధంగా జులై 11 నుండి హాల్ టికెట్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. యదావిధిగా జులై 18 నుండి డి.ఎస్.సి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు వెల్లడించింది. దీంతో మా ఆందోళనను అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే డీఎస్సీని 3 నెలలు వాయిదా వేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు. గతంలో టెట్ ఎగ్జామ్ వ్రాసి అర్హత సాధించిన అభ్యర్థులు ఇప్పటికే ఆలస్యమైందన్నారు. కావున వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఇప్పుడు మధ్య టెట్ లో అర్హత సాధించిన వారే వాయిదా కావాలంటున్నారు. వీరి ఆందోళనకు విద్యార్థి నాయకులెవరు మద్దతు ఇవ్వకపోవడం గమనార్హం. కానీ ప్రభుత్వం మాత్రం వందల సంఖ్యలోనే ఉద్యోగాలు ఇస్తూ వారిని నిరాశకు గురిచేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఇక మరోవైపు తెలంగాణలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఉద్యోగార్థులు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం నో చెబుతోంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు యథావిధిగా జరుగుతాయని వెల్లడించింది. అభ్యర్థులు సాయంత్రం 5 గంటల నుంచి వెబ్సైట్లో డీఎస్సీ హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.

# గులాబీ-కలిసొస్తున్న కాలం




కర్నూలు, జూలై 9,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మంచి రోజులు వస్తున్నట్లే కనిపిస్తున్నాయి. కేసీఆర్ కు కష్ట సమయంలో చంద్రబాబు అనుకోకుండా ఇచ్చిన తెలంగాణలో రీ ఎంట్రీ సానుకూలంగా మారనుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటి వరకూ కేసీఆర్ కు కొంత వ్యతిరేకత తెలంగాణలో కనిపిస్తుందన్న విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో అనుకోకుండానో, కావాలనో టీడీపీ అధినేత చంద్రబాబు తిరిగి తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని భావించడం కొంత కలసి వచ్చే అంశంగానే చూస్తున్నారు. ఇప్పటి వరకూ కొంత వ్యతిరేకత ఉన్న తెలంగాణ ప్రజల్లో మళ్లీ ఏకం కావడానికి చంద్రబాబు ఎంట్రీ దోహదపడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ నేతలను తమ లీడర్లుగా చూసేందుకు తెలంగాణ ప్రజలు ఇష్టపడరు. అది చంద్రబాబు అయినా.. జగన్ అయినా సరే.. వాళ్లు ఇక్కడ మళ్లీ పెత్తనం చేయడానికి వస్తున్నారనే అభిప్రాయమే కలుగుతుంది. ఆంధ్రావాళ్ల ఆధిపత్యాన్ని వదిలించుకున్నా ఇంకా వెంట పడుతుండటమేంటని ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్దయెత్తున తెలంగాణ యువకులు కామెంట్స్ పెడుతున్నారు. మొన్న చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో హైదరాబాద్ వచ్చిన సందర్భంగా పెద్ద పెద్ద హోర్డింగ్ లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై అనేక మంది నేరుగానే అభ్యంతరం తెలిపారు. తెలంగాణ గడ్డ మీద మళ్లీ ఇదేందంటూ సోషల్ మీడియాలో పెద్దయెత్తున కామెంట్స్ వచ్చి పడ్డాయి. దీంతో ఆ ఫ్లెక్సీలను, హోర్డింగ్ లను వెంటనే కొందరు తొలగించడం కూడా అంతే స్పీడ్ గా జరిగింది.బండి సంజయ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు... అదేవిధంగా బీఆర్ఎస్ నేతలు వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబును హైదరాబాద్ లో కలవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరితే ఇప్పటి వరకూ పెద్దగా పట్టించుకోని వారు మాత్రం చంద్రబాబును కలసిన తర్వాత మాత్రం కొంత వ్యతిరేకంగా కామెంట్స్ పెడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరెకపూడి గాంధీతో పాటు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు కూడా చంద్రబాబును కలసిన వారిలో ఉన్నారు. మొన్నటి వరకూ దూరంగా ఉన్న ఎమ్మెల్యేలు ఇప్పుడు చంద్రబాబుకు దగ్గర కావడంతో ఒకింత బీఆర్ఎస్ కు ప్లస్ పాయింట్ అవుతుందన్న విశ్లేషణలు అయితే జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ తో కలసి బీఆర్ఎస్ ను తెలంగాణలో ఇబ్బంది పెట్టడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్న విమర్శల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ పై సానుభూతి పెరిగే అవకాశాన్ని ఎంత మాత్రం కొట్టిపారేయలేం. 2018 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తో కలసి టీడీపీ పోటీ చేసినందునే అప్పట్లో కూటమి అధికారంలోకి రాలేకపోయిందని ఇప్పటికీ గాంధీ భవన్ లో నేతలు చెబుతుంటారు. మరోసారి తెలంగాణ రాజకీయాల్లో కాలు.. వేలు చంద్రబాబు పెడితే అది కేసీఆర్ కు సానుకూలంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కంటే.. రాష్ట్ర సెంటిమెంట్ నే ఎక్కువ మంది తీసుకుంటారు. అది జగన్ అయినా.. వైఎస్ షర్మిల అయినా.. చంద్రబాబు అయినా సరే... తెలంగాణలో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేద్దామంటే కుదరదని నేరుగానే చెబుతున్నారు. చంద్రబాబు ఎఫెక్ట్ బీజేపీ పైనకూడా పడే అవకాశముందని అంటున్నారు. అంతే కాదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు కూడా నష్టం జరగుతుందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మొత్తం మీద చంద్రబాబు అలా వచ్చి ఇలా కేసీఆర్ నెత్తిన పాలు పోసి వెళ్లారన్నది మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు కొందరు సీనియర్ నేతలు. మరి ఏం జరుగుతుందన్నది చూడా

# భూసార కేంద్రాల తీరు అస్తవ్యస్థం

## సమయానికి అక్కకు రాని పరీక్షలు

విశాఖపట్టణం,జూలై9: సిబ్బంది కొరతతో భూసార పరీక్షా కేంద్రాలు నిస్తేజంగా మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల్లో భూసార పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏటా జనవరి నుంచి మే నెలాఖరు వరకు మాత్రమే భూసార పరీక్షలు చేస్తుంటారు. మిగిలిన సమయంలో భూసార పరీక్షలు పెద్దగా జరగవు. అంతేకాకుండా గత ఏడాది నుంచి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఆ గ్రామంలో ఉన్న అన్ని సర్వే నంబర్లలోని భూముల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో నామమాత్రంగా ఉన్న సిబ్బంది పైలట్ గ్రామాల్లో మాత్రమే భూసార పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో నాలుగు కేంద్రాలు వుండగా, ఒక్క అనకాపల్లిలో మాత్రమే భూసార పరీక్షలు జరుగుతున్నాయి. పొలాల్లో మట్టిని సేకరించి, ల్యాబ్లో పరీక్షించి రైతులకు వివరాలు అందజేయడానికి ఎవరూ లేకుండా పోయారు. ఆయా కేంద్రాలకు రైతులకు తీసుకువచ్చిన మట్టి నమూనాలను అనకాపల్లి పంపుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రస్తుతం ఉన్న భూసార పరీక్షా కేంద్రాల పరిస్థితి పరిశీలించగా... మొక్కుబడిగా పనిచేస్తున్న విషయం తెలిసింది. జిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లి, పాడేరు, విశాఖపట్నంలో మాత్రమే భూసార పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో సంచార భూసార పరీక్షా కేంద్రం ఉంది. అయితే ఈ కేంద్రం జిల్లాలో సంచరించేందుకు వాహనం లేకపోవడంతో అక్కడ ఉండే సిబ్బందికి జిల్లాలో కొన్ని మండలాలకు కేటాయించారు. నర్సీపట్నంలో భూసార పరీక్షా కేంద్రాన్ని సుమారు పదేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. కొన్నాళ్ల తర్వాత తొలగించారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో సరైన సిబ్బంది లేరు. కేంద్రంలో మట్టి నమూనాలను పరీక్షించేందుకు అవసరమైన పరికరాలు, రసాయనాలు, ఇతర సామగ్రి ఉన్నప్పటికీ పరీక్షలు నిర్వహించే సిబ్బంది లేకపోవడంతో అలంకారప్రాయంగా మారింది. దీంతో రైతులు ఎవరైనా మట్టి నమూనాలను తీసుకువస్తే వాటిని అనకాపల్లి భూసార పరీక్షా కేంద్రానికి పంపిస్తున్నారు. పాడేరు కేంద్రంలో కూడా దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. దీనివల్ల భూసార పరీక్షల ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం జరుగుతున్నది.

# పాత్రలో జీవించడం గుమ్మడి ప్రత్యేకత

## చిన్న వయసులోనే పెద్ద పాత్రలు వేసిన ఘనాపాటి

గుంటూరు,జూలై9: చిన్న వయసులోనే బరువైన పాత్రలు పోషించిన గనాపాటి దివంగత గుమ్మడి వెంకటేశ్వర రావు. మెథడ్ యాక్టింగ్కి మీనింగ్ తెలిసేలా చేశారు. పాజిటివ్, నెగిటివ్ క్యారెక్టర్ ఏదైనా అందులో జీవించాల్సిందే. లీడ్ రోల్ అయినా అతిథి పాత్రైనా.. ఆ సినిమాపై తనదైన ముద్ర వేయాల్సిందే. అదే గుమ్మడి వెంకటేశ్వర రావు ప్రత్యేకత. ఏ పాత్ర అయినా అలవోకగా చేసే గుమ్మడి నటన అందరికీ గుర్తుండిపోయింది. గుమ్మడి జయంతి సందర్భంగా ఆయనను ఓసారి గుర్తు చేసుకోవడం అవసరం. గుమ్మడి వెంకటేశ్వరరావు 1927 జూలై 9న గుంటూరు జిల్లా తెనాలి తాలూకా రావికంపాడు గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. గుమ్మడి వెంకటేశ్వరరావుకు బాల్యం నుంచీ ఏదో ఒక వైవిధ్యం ప్రదర్శించాలనే తపన ఉండేది.యన్టీఆర్ తమ ఎన్.ఏ.టి. సంస్థ నిర్మించిన చిత్రాలలో మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించారు.

అలా రామారావు సొంత చిత్రాలు ? 'పిచ్చి పుల్లయ్య, తోడుదొంగలు, జయసింహ' లో గుమ్మడి కీలక పాత్రలు పోషించారు. ఆ తరువాత గుమ్మడి మరి వెనుదిరిగి చూసుకోలేదు. 'తోడుదొంగలు'లో గుమ్మడి వయసు మీరిన పాత్ర ధరించడం చూసిన పి.పుల్లయ్య తన 'అర్ధాంగి' చిత్రంలో ఏయన్నార్, జగ్గయ్యకు తండ్రిగా నటించే పాత్రను ఇచ్చారు. తన కన్నా వయసులో పెద్దవారయిన నటులకు తండ్రిగా నటించడంతో అప్పటి నుంచీ గుమ్మడికి అధికంగా తండ్రి పాత్రలే పలకరించసాగాయి. ఒకే రకం పాత్రలు ధరించినా, వాటిలో తనదైన బాణీ ప్రదర్శించడానికి గుమ్మడి ప్రయత్నించేవారు.అనేక విలక్షణమైన పాత్రల్లో సలక్షణంగా నటించిన గుమ్మడికి 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రం ఎనలేని పేరు సంపాదించి పెట్టింది. ఈ చిత్రం ద్వారా ఆయనకు రాష్ట్రపతి బహుమతి కూడా లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. రాష్ట్రప్రభుత్వం 'రఘుపతి వెంకయ్య అవార్డు'తో గౌరవించింది. సాత్వికాభినయంలో తనకు తానే సాటి అనిపించుకున్న గుమ్మడి పేరు తలచుకోగానే ఆయన ధరించిన అనేక వైవిధ్యమైన పాత్రలు మన కళ్ళ ముందు కదలాడుతూ ఉంటాయి. అదీ గుమ్మడి అభినయంలోని ప్రత్యేకత! గుమ్మడి తన చివరి రోజుల్లో చిత్రసీమలో తన అనుభవాలను 'తీపి జ్ఞాపకాలు ? చేదు గుర్తులు' పేరుతో రాసుకున్నారు. 2010 జనవరి 26న గుమ్మడి తుదిశ్వాస విడిచారు. తెలుగు చిత్రసీమ చూసిన మహానటుల్లో గుమ్మడి పేరు శాశ్వతంగా నిలచిపోతుంది. నవతరం ప్రేక్షకులు సైతం గుమ్మడి మెథడ్ యాక్టింగ్ చూసి ముగ్ధులవు తున్నారు..

# రాజు గారు టీటీడీ పదవి వద్దంటున్నారా....

విజయనగరం, జూలై 9, ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే టీటీడీ ప్రక్షాళనపై ఫోకస్ పెట్టారు. సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత తన బాధ్యతలు స్వీకరించడానికి ముందు తిరుమల వెంకన్నను దర్శించుకున్న చంద్రబాబు? టీటీడీ ప్రతిష్ట పెంచేలా తొలి అడుగు వేశారు. ఈవోను బదిలీ చేసి కొత్త ఈవోను నియమించారు. అదేసమయంలో తిరుమల పాలక మండలిని కొత్తగా నియమించాలని.. కొందరు నేతల పేర్లను పరిశీలిస్తున్నారు.టీటీడీ చైర్మన్ పదవి కోసం టీడీపీలో చాలా మంది ప్రయత్నిస్తున్నట్లు చాలా కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ లీడర్.. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు పేరు ప్రముఖంగా వినిపించింది. రాజకీయాల్లో క్లీన్ ఇమేజ్ ఉన్న అశోక్ గజపతిరాజు ఐతేనే తిరుమల ప్రతిష్ఠ పెరుగుతుందని? ప్రభుత్వంపైనా మంచి ఇమేజ్ ఉంటుందని భావించారట సీఎం చంద్రబాబు. కానీ, చంద్రబాబు ప్రతిపాదనకు అశోక్ తిరస్కరించినట్లు జరుగుతున్న ప్రచారమే ఆసక్తికరంగా మారింది.ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న అశోక్ టీటీడీ చైర్మన్ పదవిని వద్దనుకోవడం ఏంటని రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. 1978లో రాజకీయాల్లో ప్రవేశించిన అశోక్ గజపతిరాజు.. సీఎం చంద్రబాబుతో సమకాలీన రాజకీయాలు చేశారు. అశోక్ అంటే సీఎం చంద్రబాబుకు కూడా ప్రత్యేక గౌరవం.అశోక్ కావాలంటే టీడీపీలో ఏ పదవి అయినా ఆయన ముందు వాలిపోతుంది. కానీ, పార్టీ ఇస్తామన్న పదవిని సైతం ఆయన వద్దనుకోవడమే చర్చకు తావిస్తోంది. సుమారు 45 ఏళ్ల నుంచి రాజకీయాలు చేస్తున్న అశోక్గజపతిరాజు ఈ సారి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు టీటీడీ చైర్మన్ పదవిని వద్దనుకోవడానికి కూడా ఇదే కారణమా? అన్న చర్చ జరుగుతోంది.మరోవైపు విజయనగరం సంస్థానాదీసుడుగా, మాన్సస్ సంస్థల చైర్మన్గా ఉన్న అశోక్గజపతిరాజు ఉత్తరాంధ్రలో 108 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్త. విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయంతోపాటు ఉత్తరాంధ్రలోని ప్రతిష్ఠాత్మక దేవాలయాలైన రామతీర్థం, సింహాచలం ఆలయాలకు అశోక్ గజపతిరాజు చైర్మన్.పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా అశోక్ ఆధ్వర్యంలోనే ఆయా ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించాల్సివుంటుంది. ఈ కారణం కూడా టీటీడీ చైర్మన్ అవకాశాన్ని వద్దనుకోవడానికి ఓ కారణంగా చెబుతున్నారు. వాస్తవానికి టీటీడీ చైర్మన్ అంటే అదో ప్రొటోకాల్ పదవి. కోట్ల రూపాయల



నిధులు, హైందవ ధర్మం విస్తృతికి కృషి చేసే అవకాశం ఉంటుంది.కానీ, అశోక్ వయసు, ఇతర బాధ్యతల వల్ల ఆ పదవికి న్యాయం చేయలేనని నిర్ణయించుకున్నారట. టీటీడీ చైర్మన్గా ఎక్కువ కాలం తిరుమలలో ఉండాల్సివుంటుంది. వీవీఐపీలు తాకిడి ఎక్కువగా ఉండే తిరుమలలో తన ప్రొటోకాల్ కూడా అడ్డు పడకూడదనే ఉద్దేశమే అశోక్ టీటీడీ చైర్మన్ గిరీని వద్దను కోడానికి ఓ కారణంగా చెబుతున్నారు.భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి, ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తిరుమలకు వచ్చినప్పుడల్లా వీవీఐపీ ఆహ్వానం వంటి కఠినమైన ప్రోటోకాల్ను పాటించాలి. దర్శనం కోసం చైర్మన్ వీవీఐపీలతోపాటు ఆలయంలోకి వెళ్లాలి. వారికి ప్రోటోకాల్ ప్రకారం అన్ని సౌకర్యాలు అందేలా చూడాలి. ఇవన్నీ చేయాలంటే అశోక్ గజపతి వంటి వ్యక్తులకు సరిపడని అంశంగా పరిగణిస్తున్నారు.ఎప్పుడూ రాచ ఠీవితో ఉండే అశోక్ గజపతిరాజు? నిత్యం స్వామివారి సేవతో పాటు? అటు కఠిన ప్రోటోకాల్ లో ఉండాలంటే అతని స్వభావానికి కుదరని పని. ఇవన్నీ ఆలోచించే టీటీడీ చైర్మన్ పదవిపై తనకు ఆసక్తి లేదని చెప్పారని సమాచారం. ప్రస్తుతం అశోక్ ఆరోగ్యం, వయస్సు రీత్యా?. మనశ్శాంతి, గౌరవం ఉండే పదవిని కోరుకుంటున్నారట? కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆఫర్ చేస్తే గవర్నర్గా పనిచేసేందుకు సిద్ధమని సంకేతాలిచ్చినట్లు చెబుతున్నారు. మరి అశోక్ ఆశిస్తున్నట్లు గవర్నర్ గిరీ వస్తుందా? లేక పార్టీ ఇంకేమైనా ఆఫర్ చేస్తుందా? అన్నది చూడాల్సిందే.

# రేషన్ దుకాణాల తనిఖీలకు మంగళం పాడారా ?

## 90 శాతం దుకాణాల్లో అక్రమాలు అవినీతి ముడుపులతో సరి వాహనాలు ఉన్న బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న రేషన్ బియ్యంతిలాపాపం తలా పిడికెడు

బద్వేలు ,రేషన్ దుకాణాల తనిఖీలకు రెవెన్యూ అధికారులు మంగళం పాడారా ? వారి వ్యవహారం చూస్తుంటే అవుననే సమాధానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. బద్వేలు గోపవరం మనలాల్లో దాదాపు 60 కి పైగా దుకాణాలు ఉన్నాయి 90 శాతం పైగా రేషన్ దుకాణాల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఈ విషయం సంబంధిత అధికారులు కూడా బాగా తెలుసు. ప్రభుత్వం ఇటీవల రేషన్ ఇచ్చేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది వీటిలో కొన్ని వాహనాలు ఎప్పుడో మూలనపడ్డాయి. పనిచేస్తున్న వాహనాల ద్వారా బియ్యము ఇతర సరుకులు పంపిణీ జరుగుతున్నప్పటికీ వాటిలో అధిక భాగం బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు కూడా ప్రవేట్ సంభాషణలో అంగీకరిస్తున్నారు. నెలవారి ముడుపులకు అలవాటుపడ్డ కొందరు అధికారులు కొంతమంది సిబ్బంది కనీసం తనిఖీలు చేసిన దాఖలాలు కూడా లేవు. ఫిర్యాదులు వస్తే రేషన్ షాపులు తనిఖీలు చేస్తామని వితండ వాదాన్ని అధికారులు వినిపిస్తున్నారు. మొదటినుంచి వీరి వ్యవహారం ఇలాగే ఉంది రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలు అన్ని ఇన్ని కావు. ప్రతి సరుకులో కోత విధిస్తున్నారు. ముఖ్యంగా బియ్యం విషయంలో కేజీ నుండి మూడు కేజీల వరకు తగ్గించి బ్లాక్ మార్కెట్ కు పంపుతున్నారు. ఇది కూడా అందరికీ తెలిసిన విషయమే. రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలు అధికారులకు బాగా తెలుసు కానీ వారిస్తున్న ముడుపులు వారి చేతులు కట్టేస్తున్నాయి. కొంతమంది రేషన్ దుకాణాల వారితో బాధ్యత కలిగిన సిబ్బందికి విడదీయరాని సంబంధాలు ఉన్నాయి. ఇది కూడా ఎవరు కాదనలేని నిజం బ్లాక్ మార్కెట్ చేసేవారు. విలాసవంతమైన వాహనాల్లో తిరుగుతూ నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తూ కేవలం కార్యాలయాలకు పరిమితమయ్యారు. ఇది కూడా ఎవరు కూడా కాదనలేని పచ్చి నిజం. విలాసంతమైన వాహనాలు కూడా రేషన్ డీలర్లు ఇచ్చిన ముడుపులతో కొనుగోలు చేసినవే అధికారులు సిబ్బంది రేషన్ దుకాణాలను మొక్కుబడిగా తనిఖీలు చేసిన పాపాన ఇంతవరకు పోలేదు. ఇది డీలర్లకు వరంగా మారింది. దుకాణాలకు వచ్చిన సరుకులు రేషన్ కార్డుదారులకు సక్రమంగా ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారు. ఈ విషయం కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు. బియ్యము ఇతర సరుకులు అక్రమంగా రవాణా చేసే స్మగ్లర్లతో చేతులు కలిపిన మెజార్టీ డీలర్లు బియ్యాన్ని ప్రజలకు అందివ్వకుండా వేరు వేరు మార్గాల ద్వారా తరలించవలసిన చోటికి ప్రతినెల తరలిస్తున్నారు. ఈ విషయం కూడా అధికారులకు ఎంతో బాగా తెలుసు. అయినప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందవలసిన సరుకును తూకాల్లో కోత విధిస్తూ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నారు ఇదేమి అన్యాయమని ఎవరైనా నిలదీస్తే మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోమని కొంతమంది డీలర్లు ప్రజలపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. కొంతమంది డీలర్లు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారంటే వారి వెనుక ఎవరున్నారో చెప్పకనే తెలిసిపోతుంది. బద్వేలు గోపవరం మండలాల్లో దాదాపు 90 శాతం పైగా దుకాణాల్లో ఈ తతంగమే నడుస్తుంది. హక్కులు కమిషన్ల కోసం పోరాడే డీలర్లు ప్రజల నోరు కొట్టడం దారుణం దీనికి కొంతమంది అధికారులు మరి కొంతమంది సిబ్బంది వంత పాడడం విచిత్రం ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు జరగకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా పనిచేయాలని

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదే పదే చెబుతున్నప్పటికీ ఫలితం మాత్రం ఎక్కడ కానరావడం లేదు ముఖ్యమంత్రి ఆశయాలకు ఆదేశాలకు కొందరు అధికారులు సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు రేషన్ దుకాణాలు కనీసం మొక్కుబడిగా తనిఖీ చేయకపోవడం వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతుంది ఫిర్యాదులు వస్తేనే రేషన్ దుకాణాలు తనిఖీ చేస్తామని చెబుతున్న అధికారులు ముడుపులు దండుకోవడంలో మాత్రం అందరికంటే ముందు ఉంటారు. రేషన్ దుకాణాల నుంచి స్మగ్లర్ల నుంచి నెలవారి ముడుపులు ఎంత తీసుకుంటారు అనే విషయం త్వరలో బట్టబయలు కానుంది. ముడుపుల వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందనే వివరాలు త్వరలో తెలుస్తాయి ఈ ముడుపుల విషయంలో తిలాపాపం తల పిడికెడు అనే చందంగా చాలా కాలంగా కొనసాగుతుంది.

# ప్రశాంత వాతావరణంలో దేవాలయాల వేలం పాటలు.

వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రంలోని ఆంజనేయ, భాస్కర నందీశ్వర , దొర్వి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలకు సంబంధించిన భూముల కౌలు వేలం పాటలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. మంగళవారం ఆలయ కార్య నిర్వాహణాధికారి సాయి జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ మూడు దేవాలయాలకు సంబంధించి 36 ఎకరాల79 సెంట్లు గల భూములు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి వేలం పాటలు నిర్వహించగా 3,31,500 రూపాయలు రాగ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 81,500 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓ సాయి జయచంద్రా రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో దేవాలయ ఇన్స్పెక్టర్ కార్తీక్, పోలీస్ అధికారులు, పలువురు దేవాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు





శ్రీ ప్రస్థానం : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలంలోని తిరుపాడు గ్రామంలో సాగు చేసినటువంటి పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు, శివరామకృష్ణ,ఏ ఆర్ ఎస్ హర్ష వర్ధన్, పరిశీలించిన పంటలు ,పత్తి, మినుము మొక్కజొన్న, సోయాబీన్, తదితర పంటలను పరిశీలించారు ,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్త శివరామకృష్ణ , ఎస్ ఆర్ ఎఫ్ హర్షవర్ధన్ , వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇందులో పత్తి పంట లో పచ్చ దోమ గమనించడం జరిగింది. అదేవిధంగా సోయాబీన్ మరియు మినుము పంటలో ఆకు తొలుచు పురుగు గమనించడం జరిగింది. వీటి నివారణకు వేప నూనె 5 ఎం ఎల్ ఒక లీటరు నీటికి,వర్షాబావ పరిస్థితుల వల్ల పెట్టను అధిగమించటానికి 10 శాతం యూరియాను పిచికారి చేయమని చెప్పడం జరిగింది. వ్యవసాయ శాఖకు సంబంధించి పీఎం కిసాన్, కౌలు కార్డులు, ఆర్.బి.కె ల యందు ఎరువుల లభ్యత, పాడి పంటల మాసపత్రిక కొనుగోలు, గడివేముల మండలానికి 588 మట్టి నమూనాలను సేకరించవలసి ఉంది. వాటిపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త, శివరామకృష్ణ, ఏ ఆర్ ఎస్ హర్షవర్ధన్,వ్యవసాయ శాఖ అధికారి హేమ సుందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ మంత్రులు

విజయవాడ,తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, సిడబ్ల్యుసి సభ్యులు రుద్రరాజు తదితరులు మంగళవారం నాడు విజయవాడ కనుకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.వారికి కనుకదుర్గ ఆలయం వద్ద ఆలయ ఈవో మరియు జిల్లా రెవిన్యూ అధికారి, జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు . ఆలయంలో ఆలయ అర్చకులు మల్లయ్య శాస్త్రి, మరియు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మవారి గర్భగుడిలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో తెలంగాణ రాష్ట్రం విలసిల్లాలని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి కడప ఆర్ జె డీ శ్యామ్యూల్





శ్రీ ప్రస్థానం: పాణ్యం ఇన్చార్జి : పాణ్యం మండలంలో కేజీబీవీ ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు,విధులపట్ల బాధ్యతా రాహిత్యం గా ప్రవర్తిస్తూ.. నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు కె. శ్యామ్యూల్ హెచ్చరించారు. కడప ఆర్జెడీ గా బాధ్యత లు చేపట్టిన అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం కేజీబీవీ ని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించి మెనూ లో భాగంగా వండిన సాంబార్ కు రాసానికి తేడా లేకుండా ఉండటమేమిటని సిబ్బందిని ప్రశ్నించారు. కర్రీ కోసం వండిన బీరకాయ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేదని ఇది ఎంత మందికోసం సిద్ధం చేశారని మండి పడ్డారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నాణ్యమైన భోజనం అందించాలని చిత్తశుద్ధితో ఉంటే దాన్ని దుర్వినియోగపరుస్తున్నారని అన్నారు. ఈరోజు విధుల్లో వున్న సిబ్బంది కి షోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటన లు తమ పరిధి లో ఎక్కడ వున్నా శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం ఏపి మోడల్ స్కూల్ ను తనిఖీ చేయగా అక్కడి వసతులు సంతృప్తి కరంగా ఉండటం తో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడగా విద్యార్థులు అన్నింటికి సమాధానం ఇచ్చారు. విద్యార్థులకు కిట్లు వాకబు చేయగా అన్నీ అందినట్లు తెలిపారు..బాగా చదివి పరీక్షలు రాయాలని నిజాయితీ తో సంపాదించుకున్న మార్కులు అలాగే జ్ఞానమే ముఖ్యమన్నారు. ఆయన తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్ శ్యామ్యూల్ పాల్ ఉన్నారు.

# అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యవర్గ సమావేశము నిర్వహించడం జరిగింది



ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామచంద్ర రెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సమావేశానికి జిల్లాలో ఉన్నటువంటి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుడు యొక్క పిల్లలకు ఉచిత విద్య అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని అది కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ఉచితంగా అందించాలని గత ప్రభుత్వం లో ఇది జర్నలిస్టులకు నోచుకోలేదని ఈ ప్రభుత్వంలో జర్నలిస్ట్ అందరికీ కూడా న్యాయం జరుగుతుందని ఆయన తెలియజేశారు సమస్యలు ఏవైనా కూడా తన దృష్టికి వచ్చింది వెంటనే పరిష్కారం దిశగా మేము ముందుకు వెళ్దామని జర్నలిస్ట్ పిల్లలు ఉచిత విధితోపాటు ఇంటి పట్టాలు మరియు హెల్త్ కార్డులు సమస్య ప్రస్తుతం రాష్ట్ర కమిటీ కూడా ఈ సమస్యల పైన పోరాటం చేస్తుందని తెలియజేశారు జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ మునుపటిలో ప్రభుత్వంలో జర్నలిస్టుల పైన జరిగిన దాడులు ప్రతిఘటిస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో పలు ఉద్యమాలు నిర్మించిందని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పోరాటం చేసినందుకు ప్రతిఫలంగా సమస్యలు పరిష్కారం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలు గుంతకల్లు తాడిపత్రి గుత్తి సంబంధించిన వాటిపై పోరాడుతూ ఎన్నో సమస్యల పట్ల విజయం సాధించామని ముఖ్యంగా ఐక్యమత్యం ప్రధానంగా జర్నలిస్ట్ యొక్క అభివృద్ధికి దోహదమని తెలియజేశారు కడపలో మల్లికార్జునరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్న పత్రికలు పెద్ద పత్రికలు మీడియా పరంగా వివిధ దేశాల్లోనూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మనలో మనకు ఐక్యత సన్నగిల్లిందని ఇది ఉన్నంతవరకు జర్నలిస్ట్ యొక్క అభివృద్ధి సమాజం పరంగా ఎన్నో విలువలు గౌరవం జర్నలిస్టు ఉన్నప్పటికీ ఆర్థిక వనరు సమకూరు లేక ఎంతో మనోవేదనకు గురవుతున్నారని తెలియజేశారు చేయాలంటే ప్రతి ఒక్క రంగంలోనూ మనకు పట్టు సాధించినప్పుడు మాత్రమే ఆర్థిక వనరులు సమకూర్తాయని తెలియజేశారు ఈ సమావేశానికి తీంంఖ జిల్లా నాయకులు రాము, వెంకట్ రాములు, దొడ్డప్ప, నరసింహులు, యాడికి నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజర అయ్యి సభ విజయవంతం చేశారు

# శ్రీకాళహస్తి... "సెక్యూరిటీ" కి భద్రత కరవు....

శ్రీకాళహస్తి జూలై 9 శివుడిని కొలిస్తే సుఖ సంతోషాలు.. భోగ భాగ్యాలు కలుగుతాయని.. ఎటువంటి ఆటంకాలు ఏర్పడవని భక్తులు నమ్ముతారు. రాహు కేతువులు కూడా పరారవుతారని విశ్వాసం. అయితే ఆయననే నమ్ముకున్న సెక్యూరిటీ బ్బందికి మాత్రం ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. ప్రైవేటు ఏజన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి మూడు నాలుగు నెలలకు ఒకసారి జీతాల చెల్లింపు జరుగుతున్నది. ప్రస్తుతం నాలుగు నెలలకు జీతాలు చెల్లించాల్సి ఉంది. కాంట్రాక్టు గడువు ఎన్నికలకు ముందే తీరిపోయింది. అయితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో టెండర్లు పిలవడానికి వీలులేక పొడిగిస్తున్నారు. పది రోజుల క్రితం టెండర్లు కూడా జరిగాయి. అవి ఏ దశలో ఉన్నాయో తెలీదు. ఒంగోలుకు చెందిన ఏజెన్సీ ద్వారా జీతాలను చెల్లించాల్సి ఉంది. సంస్థ నిర్వాహకుడు శ్రీకాళహస్తి కి రావడం లేదు. వచ్చినా బిల్లులను పెట్టడం లేదు. అధికారులు కూడా అడగడం లేదు. దీంతో సిబ్బంది ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. విద్యా సంస్థలు తిరిగి ప్రారంభమయ్యాయి. పిల్లల చదువు కోసం ఫీజులు చెల్లించడం, యూనిఫామ్ తదితర అవసరాలకు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఇంటి అద్దెలు చెల్లించలేక తప్పించుకు తిరుగు తున్నారు. అధికారులకు తెలిసినా ఏమీ పట్టించుకోవడం లేదు. ఏజెన్సీ నిర్వహకుడిని ప్రశ్నించడం లేదు. తమబాధలు తీర్చాలని రాష్ట్రం నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా భక్తులు శ్రీకాళహస్తి ఆలయానికి వస్తున్నారు. ఆలయంలో పనిచేసే మా బాధలు ఎవరు తీరుస్తారు శివయ్య అని సెక్యూరిటీ సిబ్బంది ఆవేదన చెందుతున్నారు.ఈవో కార్యాలయం వద్దకు వాహనాలు రాకుండా సిబ్బంది కట్టడి చేస్తున్నారు. అయితే ఒక అధికారి ద్విచక్ర వాహనాన్ని మాత్రమే అనుమతిస్తున్నారు. దీనిపై అధికారులు, సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈవో ఇచ్చిన ఆదేశాలు ఆ అధికారికి వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు..

# రాంపల్లి గ్రామంలో వైద్య శిబిరం

## గురుకుల పాఠశాల దోమల నివారణకు స్ప్రే చేయించిన వైద్య సిబ్బంది

## గ్రామాలలో డయేరియా కేసులు నమోదు కాకుండా చేయడమే వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యం

## డీఎస్ఓ డాక్టర్ నాగప్రసాద్ బాబు

తుగ్గలి,జిల్లాలోనీ అన్ని గ్రామాలలో డయేరియా కేసులు నమోదు కాకుండా చేయడమే వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యమని డిస్టిక్ సర్వలిన్స్ టీం ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం రాంపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో డయేరియా సోకినట్లు అనుమానాస్పదంగా ఉండే పేషెంట్లకు శిబిరంలో వైద్య సేవలు అందించారు.అలాగే పంచాయతీ కార్యదర్శి మనోహర్,హెల్త్కాదర్శి రోజా ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి,వీధిలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వీటిని డిస్టిక్ సర్విలిన్స్ టీం ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎవరికి డయేరియా కేసులు నమోదు కాకుండా గ్రామాల లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ప్రజలు కూడా డయేరియాకు గురికాకుండా ఉ ఒడేందుకు తమ ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అలాగే పొలాలకు వెళ్లినప్పుడు వాగులు,వంకల్లో నీటిని తాగకుండా ఇంటి వద్ద నుండి తీసుకుని వెళ్లిన నీటిని తాగాలని ఆయన తెలిపారు.అలాగే రాతన ఆశ్రమ పాఠశాల గర్ల్స్,బాయ్స్ మరియు తుగ్గలి కేజిబివి గర్ల్స్ హాస్టల్ నందు జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ చంద్రశేఖర్,మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు హెల్త్ కార్డులు శ్రీదేవి,మహాలక్ష్మి ల ఆధ్వర్యంలో దోమల నివారణలో భాగంగా దోమల మందు అల్ఫా సైఫత్రిమిన్ మందు పిచికారి చేశారు.

# "శ్రీ ప్రస్థానం" కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు...



దొర్నిపాడు, జూలై:09, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండలం లోనీ క్రిష్టిపాడు గ్రామంలోనీ పలు కాలనీల్లో చేతులు ఎత్తితే తాకేలా క్రిందకు వ్రేలాడుతూ ప్రమాదకర స్థితిలో ఉన్నా విద్యుత్ వైర్ల తో స్థానిక ప్రజలు భయాందళనకు గురి అవుతున్నారని గత నెలలో "శ్రీ ప్రస్థానం" న్యూస్ పేపర్ లో వచ్చిన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు ఏ డి. ఖాజా వలి , ఏ.ఈ. రామ్మోహన్,లు సోమవారం ఎట్టకేలకు స్పందించారు.. దీంతో సోమవారం సాయంత్రం గ్రామానికీ చేరుకొని ఎక్కడైతే విద్యుత్ వైర్లు కిందకు వ్రేలాడుతూ ప్రమాదకర స్థితిలో ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన పిదప స్పందించిన అదికారులు విద్యుత్ మరమత్తులు పనులను సత్వరమే పరిష్కరించి క్రిందకు వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని లైన్ మేన్ నాగన్న కు అదేదించగా ..మంగ్ల వారం గ్రామ సర్పంచ్ బి. శివ రామి రెడ్డి, చొరవతో లైన్ మేన్ నాగన్న ,విద్యుత్ సిబ్బంది తో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి కిందకు వ్రేలాడుతూ ఉన్నా విద్యుత్ వైర్లను పైకీ లాగి సరిచేశారు.. దీంతో స్థానిక ప్రజలు శ్రీ ప్రస్థానం న్యూస్ రిపోర్టర్ కి, యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు...

# విజిలెన్స్ మరియు వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు

కర్నూలు,ఈరోజు పత్తికొండ మండలంలోని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులు మరియు పత్తికొండ మండలంలోని విత్తనాలు మరియు ఎరువులు పురుగుమందుల అమ్మే దుకాణాలపై తనిఖీలు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగాశ్రీ రామ ఆగ్రో ట్రేడర్స్ లో విత్తనాలపై తనిఖీలు నిర్వహించడం జరిగింది . అందులో టమోట మిరప మొదలగు విత్తనాలకు సంబంధించిన రికార్డులు స్టాకు నిలువలు తనిఖీలు నిర్వహించి అనుమతి పత్రాలులేని 269 ఎణ ల 373000/-(మూడు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలు ) విలువ చేసే టమోట మిరప మొదలగు విత్తనాల అమ్మకాలు నిలుపుదల చెయ్యడం జరిగింది అలాగే ఎరువులు మరియు విత్తనాలు పురుగుమందులు నాణ్యత లేకుండా నకిలీ విత్తనాలను నకిలీ ఎరువులను పురుగుమందులను ఎవరైనా అమ్మకాలు జరిపినట్లు తనిఖీలు తేలిదే వాళ్ల యొక్క లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేస్తామని గట్టిగా డీలర్లు అందరికీ హెచ్చరికలు చేయడం జరిగినది ఎవరు కూడా రైతులకు కల్తీ విత్తనాలను మొదలగు పురుగులు ఎరువులను అమ్మ రాదు. ఆ విధంగా అమ్మకాలు చేసినారని ఎవరైనా కంప్లైంట్ ద్వారా తనిఖీలు తేలితే వాళ్లపై తప్పనిసరి క్రిమినల్ కేసులు పెట్టి కఠిన శిక్షలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఆఇ చంద్రశేఖర్ రెడ్డి మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు డి హనుమంతరావు గారు పత్తికొండ సబ్ డివిజన్ అధికారి విజయ్ మోహన్ కుమార్ గారు పత్తికొండ మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు మరియు విజిలెన్స్ కానిస్టేబుల్ భాస్కర్ వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ బాషా పాల్గొన్నారు.

# మరో తెలుగు విద్యార్థి మృతి

కాకినాడ, జూలై 9, (న్యూస్ పల్స్)ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆంధ్రప్రదేశ్కు చెందిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం చిట్యాలకు చెందిన చిట్యాలకు చెందిన గద్దే శ్రీనివాస్, శిరీష దంపతులకు ఇద్దరు సంతానం. కుమార్తె అమెరికాలో ఉంది. 2023 జనవరిలో ఆమె సోదరుడు గద్దే సాయిసూర్య అవినాష్ (26) ఉన్నత చదువుల (ఎంఎస్) కోసం అమెరికా వెళ్లాడు. అమెరికాలోనే అక్క ఇంటి వద్ద ఉంటూ ఎంఎస్ చదువుతున్నాడు. అయితే జులా 7న అవినాష్, తన అక్క కుటుంబ సభ్యులతో కలసి ఆమె స్నేహితురాలి ఇంటికి వెళ్లాడు. అక్కడి నుంచి ఇరు కుటుంబాలకు చెందిన వారు సమీపంలోని జలపాతాలు చూసేందుకు వెళ్లారు. అక్కడ సాయిసూర్య అవినాష్ ప్రమాదవశాత్తూ వాటర్ఫాల్స్లో పడిపోయాడు. అనంతరం నీట మునిగి మృతి చెందాడు. సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది.ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై తిరిగివస్తాడనుకున్న తమ బిడ్డ వాటర్ఫాల్స్లో పడి ప్రమాదవశాత్తూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఏపీలోని కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757